క్లుప్తంగా

బండి సంజయ్‌కు ఘన స్వాగతం



బండి సంజయ్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ఆదివారం తిరుమలగిరిలో ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, వై.దీన్‌దయాళ్, యాదగిరి, వెంకట్‌రెడ్డి, పూలమ్మ, శోభారాణి, వెంకటేశ్వర్లు, రవి, చంద్రశేఖర్, సాయిబాబా, హన్మంతు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పుట్ట శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, దంతాల వెంకన్న, నాగార్జున ఉన్నారు.

ఆవు దూడల పంపిణీ



రైతులకు గోవులను పంపిణీ చేస్తున్న వీరభద్ర గోశాల సభ్యులు

తుంగతుర్తి : మండల పరిధిలోని రామన్నగూడెంతండాలో రైతులకు శ్రీవీరభద్ర గోశాల ఆధ్వర్యంలో ఆదివారం ఆవుదూడల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ రామన్నగూడెం తండాలోని 10 మంది రైతులకు 20 ఆవుదూడలను పంపిణీ చేసి మాట్లాడారు. రైతులు గోవులను పెంచడం ద్వారా జీవనోపాధి కలుగుతుందని, భూసారాన్ని, పర్యావరణాన్ని కాపాడవచ్చని అన్నారు. గోవులను పెంచడం ద్వారా వాటి నుంచి మలమూత్రాలతో సేంద్రియ ఎరువులు తయారవుతాయని, సేంద్రియ ఎరువుల వాడకంతో పంటల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాంతమ్మ రాములునాయక్, గోశాల ప్రతినిధులు నవీన్, కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తారిఖ్ అన్సారీ నియామకంపై హర్షం



అన్సారీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అబ్బాస్

నూతనకల్ : రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా తారిఖ్ అన్సారీని నియమించడంపై కో ఆప్షన్ మెంబర్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అలీ అబ్బాస్ ఆదివారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో సోమవారం వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీవిజన్ లేజర్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వర్‌రావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు హెల్త్‌కార్డులు వెంట తెచ్చుకోవాలని కోరారు.

ప్రశాంతంగా సీఓఈ పరీక్ష

తుంగతుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం జరిగిన సీఓఈ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్యామలత మాట్లాడారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం 2023–24 ప్రవేశపరీక్షకు 504 మంది హాజరు కావాల్సి ఉండగా 472 మంది హాజరైనట్లు తెలిపారు.

నిర్మాణం ఘనం.. నిర్వహణ శూన్యం

- అర్వపల్లిలో హైవే వెంట పూడిపోయిన కాలువలు
- మురుగు నిలిచి ప్రజల ఇబ్బందులు
- కాలువపై మూతలు పగిలి రాకపోకలకు అవస్థలు



365బీ హైవే వెంట అర్వపల్లి సంత ఎదుట అస్తవ్యస్తంగా ఉన్న కాలువ



అర్వపల్లిలో ఏటీఎం ఎదురుగా ఆనవాళ్లు కోల్పోయిన కాలువ

అర్వపల్లి : అర్వపల్లిలో హైవే విస్తరణ సందర్భంగా సూర్యాపేట–జనగామ జాతీయ రహదారి వెంట నిర్మించిన వర్షపు నీటి కాలువలు అప్పుడే ఎక్కడికక్కడ పూడిపోతున్నాయి. పలుచోట్ల కాలువలపై వేసిన మూతలు పగిలిపోయాయి. దీనికితోడు కాలువల్లో పేరుకుపోయిన పూడికను కొన్నేళ్లుగా తొలగించడం లేదు. ఫలితంగా మురుగునీరు ఇళ్లలోకి వెళ్లి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలువల నిర్మాణం జరిగి ఐదేళ్లు కావస్తున్నా ఇంత వరకు ఎలాంటి మరమ్మతులు చేయలేదు. ప్రస్తుతం కాలువలు పలుచోట్ల ఎక్కడికక్కడ కూలిపోతున్నాయి. కాలువల్లో మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతుండటంతో రోడ్డు వెంట ఉన్న ఇళ్ల, దుకాణాల యజమానులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈహైవే వెంట రామన్నగూడెంలో నిర్మించిన కాలువలు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి. కాలువలపై ఉండే మూతలు పగిలిపోయి ప్రజలు రాత్రి వేళల్లో అందులో పడి గాయాలపాలవుతున్నారు. సంత ఎదుట కొంత కాలువ నిర్మాణం చేయాల్సి ఉంది. సంత ఎదుట వంతెన వద్ద కాలువ నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయి నీళ్లు ఇళ్లలోకి వస్తున్నాయి.

నిర్వహణ మరిచారు..

సూర్యాపేట–జనగామ జాతీయ రహదారి 365బీని కేపీఎస్ కంపెనీవారు నిర్మించారు. అయితే అర్వపల్లిలో ఎప్పటికప్పుడు నిర్వహణ చూడాల్సి ఉండగా కంపెనీవారు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పూడిపోయిన కాలువల్లో మట్టిని తొలగించాలని, కాలువలు శుభ్రం చేయాలని, విరిగిన మూతల స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులకు ఎప్పటి నుంచో విన్నవించుకుంటున్నారు. అయితే అధికారులు పట్టించుకోకపోతే కోర్టుకు వెళ్లాలని స్థానికులు నిర్ణయించారు. ఇప్పటికైనా కేపీఎస్ కంపెనీవారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మురుగునీరు ఇళ్లలోకి వస్తోంది



అర్వపల్లిలో 365బీ హైవే వెంట పోలీస్‌స్టేషన్ రూట్లో నిర్మించిన కాలువలు నిర్వహణ లేక మట్టితో పూడిపోయాయి. వర్షాలు పడినప్పుడు ఇళ్లలో నుంచి వచ్చే నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తుంది. ఈ కాలువ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉంది.

– పులిచర్ల కృష్ణమూర్తి, అర్వపల్లి

వారం రోజుల్లో శుభ్రం చేయిస్తాం



అర్వపల్లిలో హైవే వెంట ఉన్న కాలువలను వారం రోజుల్లో శుభ్రం చేయిస్తాం. ప్రస్తుతం తిరుమలగిరిలో రోడ్డు నిర్వహణ పనులు జరుగుతున్నాయి. అక్కడ పూర్తి కాగానే అర్వపల్లిలో చేయిస్తాం.

– ప్రవీణ్‌రెడ్డి, హైవే డీఈఈ

కాంగ్రెస్‌తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి



మాట్లాడుతున్న పటేల్ రమేష్ రెడ్డి

చివ్వెంల : కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వాల్యతండా, జగనాతండా, సేవాలాల్ తండా గ్రామాల్లో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. తాను గత రెండు నెలలుగా ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నానని పేర్కొన్నారు. తండాల్లో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పట్టించుకోవాల్సిన పాలకులు తండాలవైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో గిరిజనులు కనీస వసతులకు నోచుకోవడం లేదన్నారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఇంతవరకు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన పాదయాత్రతో పాటు, తన సేవలకు సంబంధించిన ప్రత్యేక మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. దీని ద్వారా ఉన్నత చదువులు చదివే వారికి ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొదాల రంగారెడ్డి, షఫీ ఉల్లా, నామా ప్రవీణ్, వెలుగు వెంకన్న, ఫరూఖ్, కొండ వెంకన్న, గండికోట లక్ష్మయ్య, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం పాఠశాల వార్షికోత్సవం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎంలు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల 89వ వార్షికోత్సవాన్ని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహించారు. ఈ పాఠశాలను స్థాపించి 89 ఏళ్లు నిండిన సందర్భంగా ఉపాధ్యాయులు పూర్వవిద్యార్థులు, గ్రామస్తుల సహకారంతో వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి జరిపారు. కాగా వేడుకలకు హాజరైన ఎంఈఓ బాలునాయక్, మండల ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి జెల్లా ప్రసాద్ మాట్లాడారు. పూర్వ విద్యార్థులంతా ఐక్యమై పాఠశాల వార్షికోత్సవాన్ని జరుపుకోవడం హర్షణీయమన్నారు. కాగా పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సహకారంతో నూతనంగా నిర్మించిన కాళోజీ కళావేదికను ప్రారంభించారు. అలాగే ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, టీఎస్‌ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ పగిడిమర్రి సాల్మన్‌రాజు రచించిన 'చదువును సరళం చేద్దాం–ఇంగ్లిషును ఈజీ చేద్దాం' అనే పేరుతో ముద్రించిన పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కాగా పాఠశాలలో చదువుకొని, ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన గ్రామ ఉపాధ్యాయులైన కర్నాటి రంగయ్య, సుతారపు కిష్టయ్య, జి. అక్కులు, రెడ్డిమళ్ల నర్సయ్య, ఎల్లంల కొమిరెల్లిలను ఘనంగా సన్మానించారు. అలాగే ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులైన దాతలను కూడా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో సర్పంచ్ కె.ఉషారాణినాగరాజు, చైర్మన్ వి.లింగమల్లు, కాంప్లెక్స్ హెచ్‌ఎం తబిత, పీఎస్ హెచ్‌ఎం సాటిక సుధాకర్, ఉపాధ్యాయులు యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, సుగుణ, ఇందిర, వెంకటేశ్వర్లు, మంజుల, మధుసూదన్‌రావు, పూర్వవిద్యార్థులు దాసరి సోమయ్య, డాక్టర్ గొళ్లబోయిన అంబేడ్కర్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు దబ్బేటి యాదగిరి, దడిపల్లి వెంకట్, కొప్పుల సోమిరెడ్డి, శిగ నజీర్, ఇరుగు రాములు, రింగు శ్రీనివాస్, ఆకారపు నాగరాజు, ఆజాద్, జగన్నాథం, బి.సతీష్, బింగి కృష్ణమూర్తి, పాక వీరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలి



సూర్యాపేట : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



భానుపురి : మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

సూర్యాపేట : బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండలం రామన్నగూడెం, మిడ్తనపల్లి గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల ప్రసాద్ పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

భానుపురి : నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కనీస వేతనాలను అమలు చేయడంతో పాటు అధికారుల నుంచి వేధింపులను తగ్గించాలన్నారు. టీచర్లు, హెల్పర్లను రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చమ్మకు నివాళి

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కడారి యాగానందం తల్లి, పట్టణ అధ్యక్షుడు కడారి నరేష్ నాయనమ్మ కడారి బుచ్చమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో మృతురాలుకు ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ నివాళులర్పించారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, బీఆర్‌ఎస్ నాయకులు దావుల లింగయ్య, డాక్టర్ జిల్లా కిరణ్, దాసరి ఊషయ్య, సుంకరి వెంకన్న, పులిచెర్ల ప్రభు, రాములు, వీరాంజనేయులు, గుర్వయ్య ఉన్నారు.

ప్రజలు భక్తి భావం కలిగి ఉండాలి



వస్తువుల పంపిణీలో పాల్గొన్న మఠం సభ్యుడు

చివ్వెంల : ప్రజలు భక్తి భావం కలిగి ఉండాలని సికింద్రాబాద్ మాతా అమృతమయ్ దేవి మఠం సభ్యుడు బ్రహ్మచారి గురు ప్రసాద్ అన్నారు. విశ్వ హిందూ ప్రచార్ భారత్ ఆధ్వర్యంలో ఆదివారం చివ్వెంల మండల పరిధిలోని ఎర్ర సూర్యాతండా గ్రామంలో నిర్వహించిన నిత్యావసర వస్తువుల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచార్ జిల్లా కన్వీనర్ గుగులోతు జైల్‌సింగ్, సర్పంచ్ ధరావతు రాజు, గోవిందరెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో ఎంపీ లింగయ్యయాదవ్

సూర్యాపేట : భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిందే నేతాజీ విద్యామందిర్ పాఠశాల అని ఆ పాఠశాల వ్యవస్థాపకుడు, రాజ్యసభ సభ్యుడు బడుగులు లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పాఠశాలకు చెందిన 1997–98 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నాగమణి, నరసింహారావు, విజయలక్ష్మి, భాను, పూర్వ విద్యార్థులు శనగాని వెంకన్న, ఇండ్ల సురేష్, అనంతుల నాగరాజు, మైలారపు రమేష్, బండి సంపత్, పూర్ణ, పంగరెక్క సంజయ్, నాగలక్ష్మి, జ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు పరిశీలన



మాట్లాడుతున్న శిక్షణ అధికారులు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో ఎలా అమలవుతున్నాయి. లబ్ధిదారులకు ఎలా చేరుతున్నాయని హైదరాబాద్ హెచ్‌ఆర్‌డీలో శిక్షణ అధికారులు ఆదివారం తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వీధులన్నీ తిరుగుతూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రూపు లీడర్ శ్రద్ధాపాల్, మమతా చౌదరి, ఆయుష్‌కుమార్, అభిషేక్ గౌడ్, హర్షవర్ధన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



పిండి మిల్లు అందజేస్తున్న అనిల్‌కుమార్

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండలంలోని ఎదురోళ్లగూడెం గ్రామానికి చెందిన లింగంపల్లి రాజుకు ప్రమాదవశాత్తు చెట్టు మీది నుంచి కిందపడటంతో నడుములు విరిగాయి. దీంతో అతడు మంచానికే పరిమితం అయ్యారు. జీవనోపాధికి ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జీపీకే ట్రస్ట్ చైర్మన్ అనిల్ కుమార్ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అతడి ఇంటికి వెళ్లి కుటుంబ పోషణ కోసం పిండి మిల్లు అందజేశారు. అన్ని విధాలా అండగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చులతో పాటు తక్షణం బీమా చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ తెలంగాణ ఫౌండేషన్ చైర్మన్ రౌతు కనకయ్య, మున్నూరుకాపు మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్, గౌరవ సలహాదారులు దంతాల వీరన్న, మున్నూరుకాపు మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు రామసాని శ్రీనివాస్ నాయుడు, మున్నూరు కాపు మహాసభ పట్టణ అధ్యక్షుడు దేగల రమేష్ నాయుడు, కొలిశెట్టి రుక్మారావు, కొలిశెట్టి మహేష్ నాయుడు, రాంబాబు, 37వ వార్డు బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

సరికొత్తగా సర్కారు బడులు

- మన ఊరు–మనబడితో సమకూరిన మౌలిక వసతులు



తంగెళ్లగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్యుయల్ డెస్క్ బెంచీలు

పెన్‌పహాడ్ : సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే మన ఊరు–మన బడికి శ్రీకారం చుట్టింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయి. మండలంలోని తంగెళ్లగూడెం, లింగాల ప్రాథమిక పాఠశాలలు మన ఊరు–మనబడి కార్యక్రమానికి ఎంపికయ్యాయి. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులన్నీ పూర్తి చేసుకొని ఆ పాఠశాలలు ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి.

సమకూరిన వసతులు ఇవే..

తంగెళ్లగూడెం, లింగాల ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల భవనాలు, తరగతి గదులను పూర్తిగా ఆధునీకరించడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. విద్యుత్ సంబంధిత పనులు పూర్తి చేశారు. గ్రీన్ చాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ ఫర్నిచర్, కిటికీలు, డోర్‌లు, స్లాబ్, కిచెన్ గది రిపేర్, బాత్ రూమ్‌ల మరమ్మతులు, గోడలకు పేయింటింగ్, వరండా ఫ్లోరింగ్, స్కూల్ నేమ్ బోర్డుల ఏర్పాటు, నీటి సంపు మోటార్ పంప్ సెట్, వాష్ బేషన్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆ పాఠశాలలు నూతన కళను సంతరించుకున్నాయి.

కొత్త రూపు తీసుకువచ్చాం



మన ఊరు–మనబడి నిధులతో పాఠశాలకు కొత్త రూపు తీసుకువచ్చాం. ఇప్పుడు పాఠశాల కార్పొరేట్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా తయారైంది. పాఠశాల కమిటీ, సర్పంచ్, తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందుతోంది.

– శారద, ప్రధానోపాధ్యాయురాలు, తంగెళ్లగూడెం ప్రాథమిక పాఠశాల

చదువుపై ఆసక్తి పెరుగుతుంది



మండలంలోని తంగెళ్లగూడెం, లింగాల ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు–మనబడి కార్యక్రమం కింద అన్ని వసతులు సమకూర్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు ఉంటే విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుంది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదం చేస్తుంది. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపాలి.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

గ్యాస్ ధరలు తగ్గించాలి

నాగారం : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం నిత్యం వంటగ్యాస్, పెట్రోల్, డిజిల్, నిత్యావసర ధరలను పెంచుతూ నిరుపేద, సామాన్య ప్రజలపై పెనుభారం మోపుతుందన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మి వారికి పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తోందని అన్నారు. పేద, మధ్యతరగతి వారికి ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేస్తూ వారిపై ఆర్థిక భారం మోపుతుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని తెలిపారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు మొల్కపురి మహేందర్, రాములు, మారయ్య, యాదమ్మ, వెంకటేశ్వర్లు, సైదమ్మ తదితరులు ఉన్నారు.

దళితుల అభ్యున్నతికి 'దళిత బంధు'



డిజైనర్ షాపును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ అన్నారు. ఆదివారం దళిత బంధు పథకం లబ్ధిదారుడు వంగాల నర్సయ్యకు మంజూరైన డిజైనర్ షాపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తిరుమలగిరి మండలాన్ని దళిత బంధు పథకంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు స్థానిక శాసన సభ్యుడు కిశోర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సంకినేని వెంకటేశ్వరరావు



మద్దిరాల : కుక్కడంలో ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న వరుణ్‌రావు

దురాజ్‌పల్లి : దేశ ప్రజలందరి ఆరోగ్య భద్రత కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టారని, అర్హులైన ప్రజలందరూ ఈ పథకంలో నమోదు కావాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో వార్డు పార్టీ అధ్యక్షుడు షేక్ సలీమ్‌పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలు ఐదు లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య బీమా పొందేలా ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబీద్, మన్మథరెడ్డి, చల్లమల్ల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు కొండంత అండ అని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావు అన్నారు. కుక్కడం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ నమోదులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకానికి ఈ–కేవైసీ నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2018లోనే ఈ పథకాన్ని ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన చాలా మంది పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, నాయకులు బీసు చిన్న వీరన్న, బొమ్మెర వెంకన్న, బింగి సోమయ్య, శిలివేరు వెంకన్న, చామకూరి లింగయ్య, బొమ్మెర నరేష్, కొత్తపెల్లి గంగాధర్, మధు, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీజయరాం స్వామి జాతర



స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

చివ్వెంల : జయరాంగుడి తండాలో శ్రీ జయరాం స్వామి జాతరను ఆదివారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆదివారం జాతరలో పలువురు నాయకులు పూజలు నిర్వహించారు. పూజల్లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, సర్పంచ్ హాలవత్ సుశీల పాల్గొన్నారు.



జాతరకు హాజరైన భక్తులు

'కంటి వెలుగు'పై ప్రజలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమంతో పాటు ఇతర సంక్షేమ పథకాలపై ఆదివారం సూర్యానాయక్‌తండాలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, రాములు, లక్ష్మణ్, ఉపేందర్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.